మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం | 02 | మార్చి | 2023 | పేజీలు : 7

# నీటి పారుదల పనులలో వేగవంతం పెంచాలి



**భూసేకరణలో అలసత్వం వహించొద్దు**
**సోలిపురం బ్రిడ్జి నిర్మాణపు పనులు ప్రారంభించాలి**
**మనుగోడు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సమీక్ష**

**మునుగోడు, మార్చి 1(మనం న్యూస్) :** మునుగోడు నియోజకవర్గ పరిధిలో మొదలు పెట్టిననీటిపారుదల పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అధికారులను ఆదేశించారు.అందుకు సంబంధించిన భూసేకరణ లో అలసత్వం చూపొద్దని ఆయన 7లో...

# ఘనంగా గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు

## మాజీ ఎంపీ బృందాకారత్ హాజరు

**మిర్యాలగూడ, మార్చి 1 (మనం న్యూస్) :** తెలంగాణ గిరిజన సంఘం 3 వ రాష్ట్రమహాసభలు ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి పార్లమెంట్ మాజీ ఎంపీ బృందాకారత్ , మాజీ ఎమ్మెల్సీ సీతారాములు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఫ్లైఓవర్ హనుమాన్ పేట బ్రిడ్జి నుండి భారీ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాలలో ప్రతిభను కనబరచాలని అన్నారు .ముఖ్యంగా గిరిజన యువత రాజకీయాల్లో తమ శక్తిని చాటాలని అన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం రవి నాయక్,గిరిజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీ రామ్ నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లు లక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లేష్, సంఘం జిల్ల అధ్యక్షులు రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర శంకర్ నాయక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రెమడాల పరుశురాములు, ఆయూబ్ వాడపల్లి రమేష్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# ప్రజాదరణను చూసి ఓర్వలేకనే రేవంత్ రెడ్డి సభలపై టిఆర్ఎస్ దాడులు

**– జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

**వలిగొండ, మార్చి 1 (మనం న్యూస్) :** రాష్ట్రంలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సభలపై టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు దాడులు చేయడం పిరికిపందల చర్య అని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం వలిగొండ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పర్యటిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు దాడులకు తెగబడుతున్నారని ఆయన అన్నారు ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పై ప్రజలకు వివరిస్తున్న నేపథ్యంలో వరంగల్ భూపాలపల్లి లో టిఆర్ఎస్ కార్యకర్తలు కోడి గుడ్లతో దాడులకు దిగుతున్నారని ఎప్పటికైనా ఇలాంటి దాడులకు స్వస్తి చెప్పాలని లేనట్లయితే మునుముందు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ



అడ్డుకుంటామని అనిల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు టిఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టిన దళితులకు మూడెకరాల భూమి దళిత బంధు రైతు రుణమాఫీ రేషన్ కార్డులు పెన్షన్లు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని మాట నిలుపుకోలేని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని ఆయన అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు వరంగల్లో వినయ్భాస్కర్ భూపాలపల్లి లో గండ్ర వెంకట 7లో...

# సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ

**– సిసి కెమెరాల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి**

**– జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా జిల్లా పోలీసుల కృషి : ఎస్పీ కె.అపూర్వరావు**

**నల్లగొండ, మార్చి 1 (మనం ప్రతినిధి) :** పోలీస్ కార్యాలయం నందు సామాజిక భద్రత (సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీ) పైన వివిధ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలతో నిర్వహించిన బుధవారం సమావేశంలో జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు మాట్లాడుతూ పోలీస్ శాఖ నేర నియంత్రణ మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తుంది. పోలీసు శాఖ తీసుకుంటున్న సిసి కెమెరాల ఏర్పాటు సహకరిస్తూ ప్రతి గ్రామాలలో,పట్టణాలలో, వ్యాపార సముదాయాలు, రహదారి కూడలిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా వివిధ




కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సిసి కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని, వీటిని ప్రతి ప్రాతంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర 7లో...

# బిఆర్ఎస్ పార్టీని బొంద పెడితేనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి : బిజెపి




**చిట్యాల, మార్చి 1 (మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం పిట్టంపల్లి మరియు చిన్నకాపర్తి గ్రామాల్లో మంగళవారం రాత్రి జరిగిన ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్ , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు, చిట్యాల మండల అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ గౌడ్ లు పాల్గొని మాట్లాడారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం 350 కి పైగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాయని ఢిల్లీలో విడుదలైన బడ్జెట్ ను సరాసరి గ్రామపంచాయతీ ఖాతాలో పడేవిధంగా 14వ 15వ ఆర్థిక సంఘాల ద్వారా నిధులు ఏర్పాటు చేశారని ప్రతి పల్లెలో ప్రతి గ్రామంలో స్వచ్ఛభారత్, మంచినీటి పథకాలు, మరుగుదొడ్లు, వైకుంఠధామాలు, రోడ్లు, డ్రైనేజీలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, రైతు వ్యవసాయం ఎరువుల సబ్సిడీ, రేషన్ బియ్యం, ఆడబిడ్డలకు సుకన్య సమృద్ధి యోజన, రైతులకు ఫసల్ బీమా యోజన, పేద ప్రజలకు ఆయుష్మాన్ భారత్, ఇల్లు లేని పేద వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఇలా 350 పైగా పథకాలు కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టారు. ఇట్టి పథకాలను తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నిరంకుశ పాలనలో నరేంద్ర మోడీ పథకాలను రాష్ట్రంలో అమలు చేయకుండా పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన కేసీఆర్ దొర అరాచక పాలనను అంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీని బొంద పెడితేనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణలో నీళ్లు నిధులు నియామకాలు అన్నీ కూడా ఆగం చేసిన కేసీఆర్ ను తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కెసిఆర్ కు ఎలక్షన్లు వచ్చినప్పుడే దళిత బంధు, గిరిజన బంధు గుర్తుకొస్తాయని తెలంగాణ రాష్ట్రంలో దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాలు కేసీఆర్ కంటికి కనబడడం లేదని వాళ్ళ అభివృద్ధిని ఏనాడు కూడా ఆకాంక్షించలేదని అన్నారు. తెలంగాణ ప్రజల గోస వినడానికి భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామానికి వెళ్లి ఈ యొక్క బిజెపి భరోసా కార్యక్రమాలని పదకొండు వేల కార్నర్ మీటింగ్స్ ఏర్పాటు చేసి విజయవంతం చేశారన్నారు. తెలంగాణలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా నరేంద్ర మోడీ అంత్యోదయ సిద్ధాంతాన్ని పాటిస్తూ ప్రతి ఒక్క పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వచ్చాక ఉచిత విద్య ఉచిత వైద్యం వెంటనే అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ నాగాచారి బూత్ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, జనార్ధన్, పొలిమేర రాము, శ్రవణ్, బిజెపి నాయకులు ప్రభాకర్, కృష్ణయ్య, నరసింహ, వెంకన్న, సత్తయ్య, వెంకటేశం, మురళి, రవి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కంపాసాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శిపై ఎంపీడీఓకు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు



**త్రిపురారం, మార్చి 1 (మనం న్యూస్) :** త్రిపురారం మండలం ఎంపీడీవోకు కంపసాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మీద ఫిర్యాదు చేశారు. కంప సాగర్ గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరంగా ఫుడ్ ప్రొడకట్స్ రైస్ మిల్లుకి సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం కొరకై గ్రామ సభలో తీర్మానం చేయకుండా గ్రామ కార్యదర్శి సహకారంతో 28/02/2023, మధ్యాహ్నం 1:40 సమయంలో శ్రీనివాస్ నగర్ సాంబశివ రైస్ మిల్లులో తీర్మానం బుక్కు మీద వార్డ్ మెంబర్ల తో సంతకం చేయించుకొని 10 వేల రూపాయలు వారికి ఇవ్వడం జరిగింది. దీనికి రైస్ మిల్ యాజమాన్యం వారు కంపసాగర్ గ్రామ ప్రజలను మోసం చేస్తూ సర్పంచ్ ,వార్డ్ మెంబర్లు,గ్రామ కార్యదర్శి తో కుమ్మక్కై గ్రామసభలో చేయాల్సిన తీర్మానం వాళ్లకు సంబంధించిన రైస్ మిల్లులోనే చేయించుకుంటున్నారు.దీనికి సంబంధించిన పూర్తి సాక్షాదారాలు మా దగ్గర ఉన్నాయి.ఇట్టి విషయాన్ని ఈరోజు కంపసాగర్ గ్రామ ప్రజలు త్రిపురారం మండల ఎంపీడీవో గారికి కార్యదర్శి గారి మీద కంప్లైంట్ చేయడం జరిగింది.అందులో పాల్గొన్నవారు వైయస్ ఎంపీపీ అవిరేండ్ల మట్టయ్య,కొండ భాస్కర్,రంగారెడ్డి,పుల్లయ్య, శ్రీనివాస్,శీను,వెంకటయ్య, సైదులు,సైదులు,అశోక్, లింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ





**త్రిపురారం, మార్చి 1 (మనం న్యూస్) :** అంజనపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం లో తేది:01-03-2023 న కంటివెలుగు కార్యక్రమం ఉదయం10.00 గంలకు గౌరవ ఎంపీపీ అనుముల పాండమ్మ-శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గజ్జెల నారాయణమ్మ-ధర్మారెడ్డి, సర్పంచ్ అవిరేండ్ల వీరయ్య ,పంచాయతీ కార్యదర్శి, డాక్టర్ తావు నాయక్,గ్రా.పం.సిబ్బంది ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేసీఆర్ చేతిలో కీలుబొమ్మగా మారిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ..

**– బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రావు..**

**– పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ ఉచిత రిజిస్ట్రేషన్ శిబిరం ఏర్పాటు**



**బీబీనగర్, మార్చి 1 (మనం న్యూస్) :** అనారోగ్య బారిన పడిన పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణలో అమలు చేయకుండా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం పూర్తిగా కేసీఆర్ చేతిలో కీలుబొమ్మగా మారిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తాలో బుధవారం పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ ఉచిత రిజిస్ట్రేషన్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో పేద ప్రజలు రోగాల బారిన పడితే అప్పులు చేసి, ఉన్న ఆస్తులు అమ్ముకొని వైద్యం చేయించుకుంటున్న సంఘటనలు నిత్యం చూస్తున్నామని, పేదలకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశ పెడితే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా డొంకతిరుగుడు సమాధానాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇందులో భాగంగానే పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించి, ఉచిత రిజిస్ట్రేషన్ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో చేరిన వారికి రూ. 5లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్ రెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంకూరి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు దసమోని వెంకటేష్, బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షుడు పొట్ట నవీన్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ బొమ్మగొని విశ్వనాథ్ గౌడ్, నాయకులు వెంపటి సుదర్శన్, అముదాల మల్లేష్, ఆకుల సాయికుమార్, వంగూరి పరంకుశం, చేవ్వగొని గణేష్, నాషబోయిన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణం దరఖాస్తుల గడువును పొడిగించాలి



**చిట్యాల, మార్చి 1 (మనం న్యూస్) :** టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా.. నేటికి చిట్యాల పురపాలిక లో రెండు పడక గదుల ఇల్ల నిర్మాణం పూర్తి చేయకుండా.. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రెండు పడక గదుల ఇళ్ల దరఖాస్తుల కోసం హడావుడిగా.. రెక్కాడితే గాని డొక్కాడని ఇల్లు లేని ఇంకా అనేకమంది పేదలకు తెలియకుండానే దరఖాస్తులు తీసుకుని ముగించడం అనేది సరైనది కాదని, బిజెపి నాయకులు చికిలంమెట్ల అశోక్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. అసంపూర్తిగా నిలిచిపోయిన రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేసి, రెండు పడక గదుల ఇండ్ల దరఖాస్తు గడువును ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు పొడిగించి తీసుకోవాలని, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని బిజెపి నాయకులు చికిలంమెట్ల అశోక్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబలి పంపిణి



**నల్లగొండ, మార్చి 1 (మనం న్యూస్) :** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి అద్వర్యములో చేపట్టిన కార్యక్రమం లో భాగంగా ఏండతీవ్రత దృష్టిలో బుధవారం ఉంచుకుని ఈ వేసవిలో ప్రయానికులకు ఇబ్బంది లేకుండా తమ వంతు ప్రయత్నంగా ఏండకాలం మొత్తం నల్లగొండ బస్టాండ్ వద్ద ఉచితంగా అంబలిని పంపిణీ చేయాలని నిర్ణయించి అట్టి కార్యక్రమానికి నేడు మన జిల్లా గవర్నర్ లయన్ మోహన్ రావు తీగల ప్రారంభించారు.వేసవికాలం సమీపిస్తున్నందున మండుతున్న వేడికి సమాజంలోని చాలామంది వ్యక్తులకు సవాలుగా మారుతున్నందున ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు అవసరమైన వారికి అంబలినిపంపిణీ చేసేందుకు ప్రణాళికను రూపొందించటం జరిగినది.ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణంలోనిలయన్స్ క్లబ్ ల ప్రతినిధులు నల్లగొండ అర్ టి. సి. డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, ప్రోగాం కోఆర్డీనేటరు జెల్లాదసరథ, రీజియన్ చైర్ పర్సన్ సామ సంజీవరెడ్డి.మాజీ కౌన్సిలర్ మిరియాల యాదగిరి.తేలుకుంట్ల సంజీవరెడ్డి. గుండె బోయిన లింగయ్య.బండారు రామలింగం.డాక్టర్ అన్సారీ. కృష్ణయ్య.పిచ్చయ్య. కిషన్. గోపనగాని యాదగిరి. లింగయ్య . లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ కార్యదర్శి మైల అశోక్ రెడ్డి.అయాక్లబ్ ల నాయకులు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈరోజు 1500మంది ప్రయాణికులకు అణబలి అందించడం జరిగింది.

# కసిరెడ్డి కోటమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి



**త్రిపురారం, మార్చి 1 (మనం న్యూస్) :** త్రిపురారం గ్రామానికి చెందిన కసిరెడ్డి నరేష్ అమ్మ కసిరెడ్డి కోటమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న నిడమానూరు మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి భౌతికదేహానికి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ మజ్జిగపు వెంకట్ రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, నగిరి శ్రీనివాస్,కుమ్మరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు

## – నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, మార్చి 1 (మనం న్యూస్) :** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలును చూసి దేశ ప్రజలు సీఎం కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు బుధవారం నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో 25 లక్షలతో సీసీ రోడ్ మరియు 20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అనంతరం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లో అక్షరాభ్యాసాన్ని ప్రారంభించి బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు గ్రామానికి చెందిన ఇద్దరికి 90 వేల రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... కెసిఆర్ నాయకత్వంలో మీ అందరి ఆశీస్సులతో మూడోసారి ఎమ్మెల్యే అవుతానన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేసి ధైర్యంగా ఓట్లు అడుగుతామన్నారు. గతంలో ఏ నాయకుడు చెయ్యన్ని అభివృద్ధిని కేసీఆర్ చేశారు..రైతన్నల సంక్షేమం కోసం ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణలో ఉన్నాయి..పక్క రాష్ట్రాలకు



తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్..తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుంది..నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతున్న మోడీ ప్రభుత్వానికి భంగపాటు తప్పదు.. కార్యక్రమంలో నకిరేకల్ జెడ్పిటిసి మాదా ధనలక్ష్మి నగేష్ గౌడ్ గ్రామ సర్పంచ్ ప్రగడ పు నవీన్ రావు మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ సైదిరెడ్డి పల్ రెడ్డి మహేందర్ రెడ్డి రాచకొండ వెంకన్న బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

## – సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను

**మునుగోడు, మార్చి 1 (మనం న్యూస్) :** భవన నిర్మాణ కార్మిక సంఘం మండల బాడి సమావేశం బుదవారం మండల కేంద్రంలోని సీపీఐ ఆఫీస్ లో ఈదా యాదయ్య అధ్యక్షత ఏర్పాటు చేశారు. ఈ



సమావేశానికి సీపీఐ మండల కార్యదర్శి చాపల శీను హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఆఫీస్ లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన కార్మికునికి నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరిగిన ప్రభుత్వం వారిని ఆదుకొని కుటుంబానికి తగినట్టు ఎక్స్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.అర్హులైన ప్రతి కార్మికునికి ప్రభుత్వపరంగా డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఇండ్ల స్థలాలు లేని కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి బెల్లం శివయ్య, కోశాధికారి భీమనపల్లి స్వామి, యాసరాని వెంకన్న, దొమ్మాటగిరి మాలాద్రి ఏర్పుల నరసింహ, రమణయ్య, పందుల చిన నరసింహ, జీడిమడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సీ అమలు చేయాలని జెన్కో ఉద్యోగుల నిరసన ధర్నా

**నాగార్జునసాగర్, మార్చి 1 (మనం న్యూస్) :** గత ఏడాది ఏప్రిల్ నుండి జెన్కో విద్యుత్ ఉద్యోగులకు పిఆర్సీ అమలు చేయాలని డిమాండ్ తో బుధవారం నాగార్జునసాగర్ లోని జెన్కో కార్యాలయం ఎదుట జెన్కో ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్కో విద్యుత్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ పిఆర్సీ అమలులో జరుగుతున్న ఆలస్యాన్ని నిరసిస్తూ గత నాలుగు రోజులుగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. అయినా యాజమాన్యం నుండి ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన కనిపించకపోవడంతో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఆర్టిజన్లకు పర్సనల్ పే బేసిక్ లో కలపాలని, అన్ లిమిటెడ్ మెడికల్ పాలసీని అమలు చేయాలని, సింగిల్ మాస్టర్ స్కేల్, స్పెషల్ గ్రేడ్ ఫోర్ మెన్ పోస్టుల మంజూరు , తక్షణ పిఆర్సీ అమలు మొదలగు డిమాండ్లతో నిరసన



కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇకనైనా యాజమాన్యం ,ప్రభుత్వము ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ జెన్కో జేఏసీ చైర్మన్ యం యాసయ్య, కన్వీనర్ సంజీవరెడ్డి ,కో చైర్మన్ కె.వి సత్యనారాయణ, కో కన్వీనర్ సైజు, శ్రావణ్ కుమార్, అంజయ్య ,నాగరాజు, రాము , సులక్ష్మి, కోటేశ్వరరావు, టీవీ రామకృష్ణ ,సుధాకర్ , శ్రీకర్ ,ఉమా ,రామకృష్ణ ,నాగరాజన్ ,హరి ప్రసాద్, వలి, నరసింహ తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్టుకు పరామర్శ

**మర్రిగూడ, మార్చి 1 (మనం న్యూస్):** మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మానే శోభన్ బాబు కూతురు మానే సంకీర్తన కొద్దిరోజుల క్రితం హైదరాబాదలో బైక్ మీద నుండి కింద పడడంతో వెనకనుంచి



బస్సు గుద్దడంతో అక్కడికిఅక్కడే మరణించింది. అట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి బుధవారం స్వయంగా వారి స్వగ్రామాన్నికి వెళ్ళి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ తన మరణం వారి కుటుంబానికి తీరని లోటనీ, వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనో ధర్యాన్ని నింపాలని అన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు ముక్కామల వెంకన్న యాదవ్, పోలోజు వేంకటా చారి, ఆలుగుబెల్లి సైది రెడ్డి, కట్టా శ్రీనివాస్, కంచర్ల శ్రవణ్ గౌడ్, కత్తుల రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్ని నివాళులర్పించారు.

# జాకటి నాగమ్మకు ఉస్మానియా డాక్టరేట్

**నల్లగొండ, మార్చి 1 (మనం న్యూస్) :** నల్లగొండలోని అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న జాకటి నాగమ్మకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. పెట్రోలజీ జియో కెమిస్ట్రీ,పెట్రోజనెసెస్ విభాగంలో ఆమె చేసిన పరిశోధన లకు గాను ఉస్మాని విశ్వ విద్యాలయం వారికి డాక్టరేట్ ను ప్రకటించింది.



ఉస్మానియా విశ్వ విద్యా లయం ప్రొఫెసర్ డాక్టర్ జె.రత్నాకర్ పర్యవేక్షణలో భూగర్భ అంశాలు పెట్రోలజీ జియో కెమిస్ట్రీ,గ్రెనెటిక్ రాక్స్ మాడుగులపల్లి నల్లగొండ జిల్లా అనే అంశంపై పరిశోధనలు గావించారు. ఆమె తన పరిశోధనలకు సంబంధించిన పరిశోధన అంశాలను జాతీయ అంతర్ జాతీయ జనరల్ లో ప్రచురించబడినవి. వీరి స్వగ్రామము నల్లగొండ జిల్లాలోని మాడుగుల పల్లి మండలం మాడుగుల పల్లి గ్రామానికి చెందివారు.వీరి తల్లిదండ్రులు జాకటి రోశయ్య , సోమమ్మ.వీరికి డాక్టర్ రావడం పట్ల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సహచర ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుపేద కుటుంబానికి అండగా వాకిటి శ్రీలతాచంద్రశేఖర్ రెడ్డి దంపతులు

**బీబీనగర్, మార్చి 1 (మనం న్యూస్) :** మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన శివగల్ల సర్వేష్ ఇటీవల మృతి చెందాడు. కాగా మృతుడి కుటుబం కడు పేదరికానికి చెందిన వారు కావడంతో బుధవారం బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీలతాచంద్రశేఖర్ రెడ్డి దంపతులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. అదేవిధంగా డబ్బులు లేక అసంపూర్తిగా వదిలేసిన ఇంట్లో ఉంటూ వారు గడుపుతున్న జీవనశైలిని చూసి మానవతా దృక్పథంతో తమ వంతు సహాయంగా ఇళ్లు పూర్తి చేయిస్తాని హామీ ఇచ్చారు. పేదకుటుంబాలకు అండగా ఉంటూ తమ వంతు సహాయ సహకారాలు అందజేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి , ములగరం పాండు, ఎరుపుల ముత్యాలు, కడగల బాబురావు, గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు శివగల నరేష్, మంద భాస్కర్, శివగల రాజు, ధనరాజ్ పాల్గొన్నారు.

# చిట్టి తల్లికి చిరుకానుక

## పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మాణిక్‌రావు

**మిర్యాలగూడ, మార్చి 1 (మనం న్యూస్) :** చిట్టితల్లికి చిరుకానుక సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే బుధవారం ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ప్రజలకు అందించే సేవలు అభినందనీయమని అన్నారు . మిర్యాలగూడ నియోజకవర్గంలో పడుచులకు ప్రజలకు అందించే





సేవలు,ప్రభుత్వ సేవల కంటే మెరుగుగా ఉన్నాయని అన్నారు. ఆడపడుచుల కళ్యాణానికి శ్రీ శ్రీనివాస శుభమస్తు కిట్టు అందించడంతోపాటు నేడు చిట్టి తల్లికి చిరుకానుక సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ప్రారంభించడం నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలోనే పార్లమెంటరీ ఇంచార్జ్ బోస్ రాజ్, ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి, పిసిసి ఉపాధ్యక్షులు నిరంజన్, మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**త్రిపురారం, మార్చి 1 (మనం న్యూస్) :** నేడు అనగా 02.03.2023 న 33 కెవి మటూర్ ఫీడరు మెయింటెనెన్స్ జరుగుతుంది కావున రేపు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సప్లై నిలిపివేయబడుతుంది, మాటూర్ సబ్ స్టేషన్, నీలాయి గూడెం సబ్ స్టేషన్ పరిధిలోని రాజేంద్రనగర్, బొర్రాయపాలెం అప్పలమ్మ గూడెం లోక్యతండ సీతయ్య తండా డొంక తండా రాగడప పలుగు తండా లచ్చ తండా కాపు వారి గూడెం మాటూరు చెన్నై పాలెం వస్త్రం తండా సత్యం పాడు తండా అల్వాల్ పాడు అంజన్న పల్లి నీలాయిగూడెం గంటారావు క్యాంప్ , అన్ని గ్రామాలకు సప్లై నిలిపివేయబడుతుంది అందరూ సహకరించగలరని కోరుతున్నావనీ త్రిపురాం విద్యుత్ ఏఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నట్టల నివారణతోనే జీవాల్లో ఎదుగుదల

**బీబీనగర్, మార్చి 1 (మనం న్యూస్) :** నట్టల నివారణతోనే మూగ జీవాల్లో ఎదుగు దల ఉంటుందని పడమటి సోమారం సర్పంచ్ తలబోయిన గణేష్



యాదవ్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని బుధవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి భూముల వేలం పాట నిర్వహణ

**బీబీనగర్, మార్చి 1 (మనం న్యూస్) :** మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ భూములు బుధవారం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలకు గాను బహిరంగ వేలం పాట నిర్వహించారు. మొత్తం 44 ఎకరాల21 గుంటలకు గాను 5బిట్లుగా విభజించి వేలం వేయగా.. 21.35 ఎకరాలు బెజ్జం శ్రీనివాస్ రూ. లక్షా ఆరువేలు, 11. 36 ఎకరాలు మొగిలిపాక బాలకృష్ణ రూ. 42 వేలు, 6–22 ఎకరాలు జి. లక్ష్మయ్య రూ. 85 వేలు, 2.35 ఎకరాలు బి. ఆంజనేయులు రూ. 50 వేలు, 33గుంటలు శంకర్ రూ. 16వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ తహసీల్దార్ సునీత, స్థానిక తహసీల్దార్ అశోక్ రెడ్డి, దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ సుమతి, ఆలయ ఈవో నరెందర్ రెడ్డి, సర్పంచ్ బక్కన బాలమణి దేవదాసు, ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది, పోలీసు శాఖ, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి రూ. 3 లక్షల విరాళం

**బీబీనగర్, మార్చి 1 (మనం న్యూస్)** : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి తన వంతు సహాయంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రావు బుధవారం రూ. 3లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కాసుల సత్యనారాయణ గౌడ్, బొర్ర లింగారెడ్డి, బీజేపీ నాయకులు తరుణ్ రెడ్డి, పిట్టల అశోక్, దాసమోని వెంకటేష్, పొట్ట నవీన్ కుమార్, సాయి, ఆకుల సాయికుమార్ పాల్గొన్నారు.



## పాదయాత్రను అడ్డుకోవడం హేయమైన చర్య

**వేములపల్లి, మార్చి 1 (మనం న్యూస్):** రేవంత్ రెడ్డి పాదయాత్రను అడ్డుకోవడం హెయమైనా చర్య అని వేములపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంత రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో రేవంత్ రెడ్డి హత్య చేస్తుంటే ప్రజల ఆదరభిమానాన్ని చూసి టమోటా కోడి గుడ్లతో దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు పొందే లాభాలను వివరిస్తుంటే ఇలాంటి దాడులు చేసి రేవంత్ రెడ్డి పాదయాత్రను అడ్డుకోవడం తగదని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు ధోని విఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తంగేళ్ల సత్తిరెడ్డి ఎన్ఎస్యుఐ నాయకులు వినోద్ పాల్గొన్నారు.



## వరంగల్ పోలీస్ కమీషనర్‌ను కలిసిన సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ

**నల్లగొండ, మార్చి 1 (మనం న్యూస్) :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ను నల్లగొండకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రామకృష్ణ బుధవారం వరంగల్లు పోలీస్ కమిషనర్ కలిశారు. ఈ సందర్భంగా ఏవి రంగనాథ్ మాట్లాడుతూ తాను నల్గొండ ఎస్పీగా పనిచేసినప్పుడు పోలీస్ పి ఆర్ ఓ గా పనిచేసి మంచి సేవలు అందించారన్నారు. కోటగిరి రామకృష్ణ కమిషనర్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.




## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: మాజీ సీఎల్పీ నేత జానా రెడ్డి

**చింతపల్లి మార్చి 1(మనం న్యూస్):** మర్రిగూడ మండలం ఖుదభక్షుపల్లి గ్రామానికి చెందిన మాజీ సమితి ప్రెసిడెంట్ సతీమణీ దశదిన కర్మకు మాజీ సీఎల్పీ నేత కందూరు జానా రెడ్డి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొని బుధవారం పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కర్నాటిలింగా రెడ్డి, పాల్వాయి స్రవంతి రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి నాయిని మాధవ రెడ్డి, సీరాజ్ ఖాన్, నేనావత్ కుమార్ పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

**చింతపల్లి మార్చి 1(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వర నగర్(మాల్) శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అండేకార్ ఆశోక్‌కు ఛైర్మన్ కమిటీ సభ్యులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఈ నెల 10న శ్రీవారికల్యాణోత్సవం, 12 రథోత్సవం(తేరు) నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానఆలయ కమిటీ ఛైర్మన్ మల్లోజు జగన్ చారి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్, ధర్మకర్తలు మాస మంజుల, అండేకార్ హరిప్రసాద్, కంకణాల రాజురెడ్డి, బాదేపల్లి నిరంజన్ గౌడ్, ఆకుతోట నరసింహా పాల్గొన్నారు.



## గంజాయి కేసులో ఐదుగురు వ్యక్తులు అరెస్ట్

### – 6 కేజీల గంజాయి స్వాధీనం

**నల్లగొండ, మార్చి 1 (మనం న్యూస్) :** గత కొంతకాలంగా నలగొండ పట్టణంలో గంజాయికి బానిసై, జల్సాలకు అలవాటు పడి ఈజీగా డబ్బులు సంపాదించాలని ఐదుగురు యువకులు పథకం వేసి ఒరిస్సా నుండి తెచ్చి లోకల్ లో అమ్మాలని నిర్ణయించుకున్నారు . ఈరోజు ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు విద్యుత్ నగర్ కాలనీలోని ఒక రూమ్ లో యువకులు గంజాయి అమ్ముతున్నారని సమాచారం రాగా, నల్గొండ టూ టౌన్ సిఐ చంద్ర శేకర్ రెడ్డి ఆదేశాను సారం నలగొండ టూ టౌన్ ఎస్ఐ లు రాజశేఖర్ రెడ్డి ,సైదులు వారి సిబ్బంది శంకర్ ,బాలకోటి , సత్యనారాయణ వెళ్లి అక్కడ ఉన్న ఇద్దరిని పట్టుకునేందుకు ప్రయత్నించగా, రాకను గమనించి పారిపోతుండగా వెంబడించి పట్టుకొని విచారించి 3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని, తహసీల్దార్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో పంచనామ నిర్వహించడం జరిగింది. వారు చెప్పిన వివరాల ప్రకారం అర్జల బావి దాబా దగ్గర గల ఒక రూములో మరొక ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి మరొక 3 ఓజ ల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అరెస్టు కాబడిన వ్యక్తుల వివరాలు(1) బోట్ల విశ్వంత్ తండ్రి కృష్ణయ్య గ్రామం: వూత్కుర్ , శాలిగౌరారం, (2) విశ్వనాధుల ఈశ్వర్ తండ్రి లేట్, బ్రహ్మాచారి , రెసిడెన్స్ ఆఫ్ శ్రీరామ్ నగర్, కాలనీ నల్గొండ (3) వాడపల్లి శివ తండ్రి రాములు , రెసిడెన్స్ ఆఫ్ గాంధీనగర్ ,నల్గొండ(4) గోసుకొండ శివ తండ్రి జనార్ధన్ రెసిడెన్స్ ఆఫ్ పానగల్, నల్గొండ (5) కొక్కు రమేష్ తండ్రి బిక్షపతి రెసిడెన్స్ ఆఫ్ శ్రీరామ్ నగర్ కాలనీ నల్గొండ. వీరి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు 6 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండుకు పంపనయినది. మీ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో ఏవైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగితే వెంటనే 100 నెంబర్ కు గాని పోలీస్ స్టేషన్కు గాని తెలియచేయగలరు.



## అలంకార ప్రాయంగా మారిన నీటితొట్లు

### ....దాహం కోసం పశువులకు తప్పని తిప్పలు

**చింతపల్లి మార్చి 1(మనం న్యూస్):** పశువుల దాహార్తి కోసం గ్రామాల్లో జాతీయ ఉపాధీ హామీ పథకం ద్వారారూ.లక్షలు ఖర్చు చేసి నీటితొట్లను ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రస్తుతం గ్రామాల్లో ఎక్కడ చూసిన నీటితొట్ల నీరు లేక కేవలం అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. చింతపల్లి మండలంలోని 34 గ్రామపంచాయతీల్లో రూ. 15 లక్షలు అంచన వ్యయంతో ప్రభుత్వం పశువుల దాహం కోసం నీటితొట్లను ఏర్పాటు చేసింది. గ్రామపంచాయతీ, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టిసారించకపోవడంతో కేవలం ఉత్సవ విగ్రహంలాగా మారాయి. పశువులు నీటి కోసం అల్లాడుతున్నాయి. అధికారులు స్పందించి నీటితొట్లో నీరు ఏర్పాటు చేసి పశువుల దాహార్తి తీర్చాలని రైతులు కోరుతున్నారు.






## సీఎం సహాయానిధి చెక్కు అందజేత

**చింతపల్లి మార్చి 1(మనం న్యూస్):** చింతపల్లి మండలం మధనాపురం గ్రామానికి చెందిన ఆడేపు అక్రంకు రూ.10000, మొతాల గణేష్‌కు రూ.21000, గుర్రం లక్ష్మమ్మకు 14500 సీఎం సహయానిధి ద్వారా చెక్కును బుధవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉడుత అక్రంయాదవ్ అందజేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.......దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నేతృత్వంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడం చాలా అభినందనీయమన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉంటూ....అర్హులందరికి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బీఆర్ఎస్ గ్రామశాఖాధ్యక్షుడు డేరంగుల రాజు, కాసాని నరేష్ పాల్గొన్నారు.



## మతవిద్వేష రాజకీయాలకు సీపీఐ వ్యతిరేఖం

### – సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్‌రావు

**హుజూర్‌నగర్,మార్చి1,మనంన్యూస్:** మతవిద్వేష రాజకీయాలకు సీపీఐ వ్యతిరేఖమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... దేశ వ్యాప్తంగా మతతత్వ రాజకీయాలకు పాల్పడుతున్న బీజేపీని అధికారం నుండి తొలగించే రోజులు దగ్గర పడాయని సీపీఐ పార్టీ ఆద్వర్యంలో బీజేపీ హటావో– భారత్ బచావో పేరిట ప్రజల్లో ఉద్యమాలు చేపడతామన్నారు. వైద్యవిద్యార్థిని ప్రీతి మరణం బాదాకరమని దోషులు ఎంతటి వారైె కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమం ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**హుజూర్‌నగర్,మార్చి1,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు -2వ విడత కార్యక్రమాన్నిపట్టణంలోని 11వ వార్డులో బుధవారం వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావన్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వద్దుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళా అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటివెలుగు శిభిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల పరిధిలో కంటివెలుగు ఆపరేషన్లు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సరితవీరారెడ్డి, తేజవత్ రాజానాయక్, కారింగుల విజయవెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, డా. సుష్మ, మల్లిక, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.



**గోపాలపురంలో.....**

మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిభిరాన్ని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ శాసనాల నాగసైదులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఎస్కే. మౌలానా, పంచాయితీ కార్యదిర్శ ఇందిరా, వైద్య గ్రామపంచాయితీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పైలెట్ ప్రాజెక్టు గా నిర్వహించాలి

**నడిగుడెం మార్చి 01 మనం న్యూస్:** ప్రకృతి వ్యవసాయం పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహించాలంటు సిఎం కేసిఆర్‌కు మండల కేంద్రానికి చెందిన ప్రకృతి వ్యవసాయ ప్రచార కార్యకర్త జర్నలిస్టు మొలుగురి గోపయ్య బుధవారం తపాలకేంద్రం



ద్వారా లేక పంపడం జరిగింది. గ్రామాల్లో పట్టణాలలో రోజు రోజుకు షుగర్,బీపి, కిడ్నీ, క్యాన్సర్‌లాంటి జబ్బుల సంఖ్య పెరుగుతుండటంతో, ఈ రోగుల సంఖ్య పెరగుతున్న నేపథ్యంలో, వ్యాధులు పెరుగేందుకు కారణం ఆహారపు అలవాట్లే కావడం వలన, ఆహర పంటలలో సమూలంగా మార్పులు చెందాలని, ప్రతి రైతు తన పంటలో కొంత భాగం ప్రకృతి వ్యవసాయం చేయడం ఎంతో మేలని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ పితామహుడు పాలేకర్ చూపిన బాటలో కొందరు రైతులు ఈ విధమైన వ్యవసాయం చేస్తు తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు.

# వైఎస్‌ఆర్‌టీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

## – వైఎస్‌ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు జేవీఆర్ : వైఎస్‌ఆర్‌టీపీ పార్టీలో బారీగా చేరికలు

**హుజూర్‌నగర్,మార్చి1,మనంన్యూస్:** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికులా పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ జల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని వైఎస్‌ఆర్‌టీపీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని నేరేడుచర్ల, పాలకీడు మండలాల నుండి 500లకు పైగా వివిధ పార్టీల నుండి జేవీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి కండువాలు కప్పిన అనంతరం వారు మాట్లాడుతూ.... దివంగత మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాల సాధనకై ఆయన కుమార్తె వైస్ షర్మిల తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించి రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే అన్ని జిల్లాలలో పార్టీ విధివిధానాలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళిందన్నారు. సూర్యపేట జిల్లాలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికులా పనిచేయాలని వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలన్నారు.



ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌టీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి రవి, మండల అధ్యక్షులు మర్రి రవీందర్‌రెడ్డి, మహిళ అధ్యక్షురాలు యశోధ, కాల్వ రమేష్, రామిశెట్టి మురళిప్రసాద్, రామకృష్ణరెడ్డి, ఎస్కే. కలీల్, అజయ్‌కుమార్, తురక శ్రీను, కుక్కడపు ఉపేందర్, రాంనాయక్, కోటయ్య, వేముల రాజు, రాములు, వినోద్, మంజూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**తిరుమలగిరి మార్చి 01 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం ద్వారా మంజురైన చికెన్ సెంటర్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని బుధ వారం ప్రారంభించారు. ఈ సంద



ర్భంగా మాట్లాడుతూ..... ఎమ్మెల్యే గాదరి కిషోర్ కూమార్ సారధ్యంలో నియోజక వర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు.



# అర్హులైన అందరికి డబుల్ బెడ్ రూంలు

**సూర్యాపేట టౌన్ మార్చి 01 మనం న్యూస్:** అర్హులైన వారందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజురు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని పట్టణంలోని 23వ వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్య అన్నారు. బుధవారం వార్డులో రెండు పడకల గదుల ధరఖాస్తులపై వార్డు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇప్పటివరకు వార్డులో 137 మంది ధరఖాస్తు చేసుకున్నారని, ఇందులో ఏటువంటి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కొరగా, ఎలాంటి అభ్యంతరాలు తన వద్దకు రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జాన్ అహ్మద్, ప్రకాశ్, రాంచంద్ర య్య, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చాగంటి అయ్యన్న, చింతమల్ల జ్యోతి, నవీన్, రాజు, గంగులు, మహేష్, సతీష్, పవన్ పాల్గొన్నారు.

# ఉప్పాల శ్రీహరి అకాల మరణం బాధాకరం

## – పౌరవేధిక ఆధ్వర్యంలో శ్రీహరి సంతాపసభ

**హుజూర్‌నగర్,మార్చి1,మనంన్యూస్:** పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సమాజసేవకుడు ఉప్పాల శ్రీహరి అకాల మరణం చాలా బాధాకరమని పలువురు వక్తలన్నారు. పట్టణంలోని వాసవి భవనంలో కుటుంబసభ్యులు, పౌరవేధిక, ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉప్పాల శ్రీహరి సంతాప సభను నిర్వహించారు. ఈ సంతాపసభలో పలువురు పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, బంధుమిత్రులు పాల్గొని శ్రీ హరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నిజాయితీ పరుడైన వ్యాపారిగా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సమాజసేవకుడిగా మంచి పేరు పొందారని ఉప్పాల శ్రీహరి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, గుండా రమేష్, గజ్జి ప్రభాకర్, గెల్లి అప్పారావు, వంగవీటి



హనుమంతరావు, కుక్కడపు రామోహన్‌రావు, సాముల శివారెడ్డి, బచ్చు రామారావు, పాలకూరి బాబు, కేవిఎన్‌మూర్తి, రంగారావు, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, తన్నీరు మల్లిఖార్జున్‌రావు, ఉప్పాల సత్యనారాయణ, రమేష్‌బాబు, కుటుంబసభ్యులు, వ్యాపారులు, ఆర్యవైశ్యసంఘం నాయకులు పాల్గొన్నారు.

# పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక దాడులు: చెవిటి

**సూర్యాపేట టౌన్ మార్చి 01 మనం న్యూస్:** రాష్ట్రంలో పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక పార్టీ నాయకులపై దాడులు చేయడం హేయమైన చర్య అని డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం భూపాలపల్లిలో పిసిసి అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు ఎనుముల రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా నిర్వహించిన బహిరంగా సభలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అనుచరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు



రాజకీయ బిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని మరిచిపోకూడదని అన్నారు. మీ వ్యక్తిగత అవసరాల కొరకు కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి అధికార పార్టీలో చేరారని విమర్శించారు. అధికారం, డబ్బు ఉందని అహంకారంతో పోలీస్ బృంధంతో దాడులు చేసే సంస్కృతి తమకు లేదన్నారు. పోలీస్ అధికారులు ఇలాంటి చర్యలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందని గుర్తుచేశారు.

# శివాలయంలో కల్యాణమండపం నిర్మాణానికి శంకుస్థాపన

**గరిడేపల్లి,మార్చి1,మనంన్యూస్:** మండల కేంద్రంలోని శివాలయంలో బుధవారం కల్యాణమండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన మొదటి సర్పంచ్ తడకమళ్ళ జానకిరామారావు అనసూర్యమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు తడకమళ్ళ వెంకటేశ్వర్‌రావు, మారుతి శేఖర్‌రావు, ఉమాదర్‌రావుల సహకారంతో కల్యాణమండపం నిర్మాణానికి పూనుకున్నారు. వేధపండితుల ఆధ్వర్యంలో మండపం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, సర్పంచ్ సీతారాంరెడ్డి, కడియం వెంకట్‌రెడ్డి, పెండెం శ్రీనివాస్, ఆలయ



చైర్మన్ రామారావు, ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం డైరీ ఆవిష్కరణ

**సూర్యాపేట మార్చి 01 మనం ప్రతినిధిః** తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం 2023 సంవత్సర డైరీని బుధవారం జిల్లా అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు చేతులమీదుగా ఆవిష్కకరణ చేశారు. అనంతరం జర్నలిస్టుల సంఘం తరపున అధనపు కలెక్టర్‌ను శాలువా సత్కరించి, డైరీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కో ఆర్డీనేటర్ తూడి జనార్ధన్ మాట్లాడుతూ...... రాష్ట్రంలో మున్నూరుకాపు జర్నలిస్టుల ఐక్యతను చాటి చెప్పేందుకు జర్నలిస్టుల డైరీని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కోంటున్న సమస్యలు ప్రధానంగా ఇండ్లు, హెల్త్ కార్డు, ఇన్స్‌రెన్స్‌లతో పాటు ప్రతి అర్హులైన జర్నలిస్టులకు అక్రీడేషన్ కార్డులు అందించేందుకు తమ సంఘం ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. దీనితో పాటు రాబోయే రోజుల్లో అన్ని జిల్లా కేంద్రాలలో మున్నురుకాపు జర్నలిస్టుల ఐక్య కార్యచరణను నిర్వహిస్తామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎనుగుల వీరాంజనేయులు, ఆర్గనైజర్



సెక్రటరీ బుక్క రాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కు ఫణింధ్ర, జర్నలిస్టులు శ్రీనివాస్, గట్టు ఆశోక్, చెంచల లక్ష్మణ్, శ్రావణ్, చల్లా రామారావు, బుక్క ఉపేందర్, ఆవుల మల్లి కార్జున్ తదితరులు పాల్గోన్నారు.

# మాదిగ అమరులకు ఘన నివాళి

**తిరుమలగిరి మార్చి 01 మనం న్యూస్ః** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్న ఆనాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్‌పై దాడి చేసిన సంఘటనలో మృతి చెందిన మాదిగ అమర వీరులకు ఎమ్మార్‌పిఎస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమయ్య మాట్లాడుతూ...... గాంధీ భవన్ పై జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన పొన్నాల సురేందర్, దామోదర, మహేష్, భారతి మాదిగల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా కమీటి సీనియర్ నాయకులు కందుకూని శ్రీను, యాదగిరి, అనుదీప్, వెంకట్, కృష్ణ తదితరులు పాల్గోన్నారు.

ఆత్మకూర్‌ఎస్ః ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తు ఉద్యమించి అమరులైన నాయకులకు బుధవారం మండల కేంద్రంలో, అమరుల చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం





నాయకులు ములకల పెల్లి రవి, బత్తుల వెంకట్రాములు, కిరణ్, వెంకటేష్, చిన్ని, మధు, గంగరాజు, తదితరులు పాల్గోన్నారు.

# మాదే భూమి సదును చేసుకుంటున్నాం

**తిరుమలగిరి, మార్చి01(మనం న్యూస్)ః** కోర్టు తీర్పు ప్రకారం మాకు వచ్చిన భూమిని మేము చదును చేసుకుంటున్నామని తిరుమలగిరి మున్సిపాలిటి కేంద్రాని చెందిన సంకేపల్లి జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 251లో ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. ఈభూమి గతంలో ఫారెస్ట్ నర్సరీకి లీజుకు ఇచ్చారని ఫారెస్ట్‌కు సంబంధించిన అధికారులు జేసీబీ తొలగిస్తున్న చెట్ల తొలగింపు పనులను నిలిపివేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కోర్టు కేసులు జరిగి ఇరుపక్షాలు అంగీకారంతో తీర్పు వచ్చిందని చెప్పారు. ఫారెస్ట్ నర్సరీకి 259 సర్వే నెంబర్‌లో బూమి కేటాయించాలని ఆయన తెలిపారు. మాకు కోర్టు తీర్పుప్రకారం వచ్చిన సర్వే నెంబర్‌లోనే చెట్లను తొలగించదానికి అనుమతి తీసుకొని తొలగిస్తున్నామని తెలిపారు.

సర్వే నెంబర్ 251లో 32గుంటలు మాదేనని తిరుమలగిరి మున్సిపాలిటి కేంద్రానికి సమీపంలోని మాలిపురం శివారులోని 251/1లో 32గుంటలు మాదేనని గంట రాంరెడ్డి తెలిపారు.



ఆయన విలేకరులతో మాట్లాడుతూ మానాన్నగారైన గంట జనార్ధన్‌రెడ్డి పేరు మీద ధరణి పోర్టల్‌లో 251/1లో 32గుంటలు 259లో 11గుంటలు 250లో 11గుంటలు మొత్తం 1ఎకరం 14గుంటల మాభూమి ఉన్నదని చెప్పారు. సంకేపల్లి జగదీష్‌రెడ్డి దౌర్జన్యంగా మాభూమిలో చెట్లను తొలగిస్తున్నారని చెట్ల తొలగింపు పనులను నిలిపివేయాలని మండల తహసిల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యం

**నడిగూడెం,మార్చి01(మనం న్యూస్)ః** ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వం లక్ష్యమని స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మిమల్లేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మాకంగా చేపట్టిన బీపీ, షుగర్ ఉన్నవారికి ఎన్‌సీడీ మందుల కిట్టు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు బుధవారం నడిగూడెం



గ్రామంలో సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధా, ఆశవర్కర్లు శ్రీలక్ష్మి, సునిత, లక్ష్మి, సైదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సబిత, స్వర్ణలత, కొండలమ్మ, కవిత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పది లక్షల వ్యయంతో సిసి రోడ్లకు శంకుస్థాపన

**తుంగతుర్తి మార్చి మనం న్యూస్ః** స్థానిక శాసన సభ్యుడు గాదరి కిషోర్ కూమార్ ఆదేశానుసారం మండల పరిధిలోని కొత్తగుడెం గ్రామ పంచాయితికి రూ. పదిలక్షల వ్యయంతో మంజురైన ఎంజీ



ఎన్ఆర్‌జిఎస్ సిసి రోడ్ల శంకు స్థాపన ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయితీలు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మట్టపెల్లి శ్రీశైలం, సర్పంచ్ నకిరెకంటి విజయ్, నాయకులు రాంచంద్ర రెడ్డి, నరేష్, నిరంజన్ రెడ్డి, సింహాద్రి, యాదయ, ఉప్పలయ్య, లింగయ్య, కరుణాకర్, చంద్రయ్య, అయోద్య, శ్రీను, చంటి, కృష్ణ, వెంకన్న, మల్లయ్య, రాజయ్య, అంబరీషా, రాములు, తదితరులు పాల్గోన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను ఉపసంహరించాలి

**సూర్యాపేట టౌన్ మార్చి 01 మనం న్యూస్ః** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌పై పెంచిన ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పేదల నుండి సోమ్మును వసూలు చేస్తుందని అన్నారు. ఎనిమిది సంవత్సరాల క్రితం రూ. 400 ఉన్న గ్యాస్ ధర, ఇప్పుడు రూ. 1160 పెరిగిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి పార్టీ విధానం చూస్తుంటే మహిళలను మళ్లి కట్టెల పోయ్యిపై వంట చేసి కన్నీరు తెచ్చేలా ఉందని అన్నారు.



# మదర్ హోప్ హైస్కూల్ పాఠశాలను సీజ్ చేయాలి

**సూర్యాపేట టౌన్ మార్చి 01 మనం న్యూస్ః** జిల్లా పరిధిలోని నాగారం మండలం పణిగిరి గ్రామంలో మేరీ మదర్ ఆఫ్ హోప్ హైస్కూల్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఐఐటి, కంప్యూటర్ పరీక్షలు, పాఠ్యపుస్తకాల పేరుతో దోపిడి చేస్తున్న పాఠశాలపై సీజ్ చేయాలని కలెక్టరేట్ కార్యలయంలో ఎఓ శ్రీదేవికి వినతి పత్రాన్ని పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ..... ఫీజుల పేరుతో విద్యార్థుల నుండి వేలాది రూపాయలను దోపిడి చేస్తున్న పాఠశాల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు కేశబోయిన వంశీ, మందడి శ్రీధర్, మహేష్ తదితరులు పాల్గోన్నారు.



# నాగారం ఇంఛార్జి ఎంపీడీవోగా దారా శ్రీనివాస్

**నాగారం, మార్చి01(మనం న్యూస్)ః** నాగారం మండలం ఇంఛార్జి ఎంపీడీవోగా దారా శ్రీనివాస్ భాద్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో జి. శోభారాణి వ్యక్తిగత కారణాల వలన సెలవుపై వెళ్లినందున ఆమె స్థానంలో నాగారం మండల పంచాయతీ అధికారి దారా శ్రీనివాస్‌కు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు.



# సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షుడిగా మేడిపల్లి వేణు

**జాజిరెడ్డిగూడెం, మార్చి01(మనం న్యూస్)ః** సూర్యాపేట జిల్లా సాంస్కృతిక సారధి నూతన టీం లీడర్‌గా జాజిరెడ్డిగూడెం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన మేడిపల్లి వేణు నియమితులైరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రజల వద్దకు తీసుకెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరిష తదితరులు పాల్గొన్నారు.



# దండు మైసమ్మ ఆలయ వద్ద షాపులను తొలగిస్తున్న అధికారులు

**ఆత్మకూర్(ఎస్), మార్చి01(మనం న్యూస్):** మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయం వద్ద రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా బుధవారం రోడ్డు వెంట ఉన్న షాప్‌లను అధికారులు తొలగించారు. రోడ్డుపైకి అక్రమ నిర్మాణాలు షాపులు రావడంతో ఆలయం వద్ద భక్తుల రద్దీ పెరిగింది. ఇటీవల ఆలయ నిర్మాణం విస్తరించడం రోడ్డుపై ట్రాఫిక్ సమస్య పెరగడం కారణంగా ఇటీవల జిల్లా కలెక్టర్ ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆర్అండ్‌బి రోడ్డుకు ఉన్న షాపులను కట్టడాలను వెంటనే తొలగించి ఆలయం సమీపంలో రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని ఆదేశించారు. బుధవారం ఆర్అండ్‌బి, రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో షాపులను జేసీబీలు ప్రొక్లైన్లతో తొలగించారు. 20 ఏళ్లుగా ఆలయం ముందు షాపులు నడిపించుకుంటున్నామని కనీసం ముందస్తు సమాచారం నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా అధికారులు తొలగిస్తున్నారని బాధితులు అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. ఆర్అండ్‌బి



రోడ్డు 100ఫీట్ల వరకు విస్తరించి ఉందని రోడ్డును అక్రమించిన షాపులు మాత్రమే తొలగించామని ఆర్అండ్‌బి ఈఈ యాకూబ్ తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ మేమవూలిని, ఎంపీడీవో మల్సూర్‌నాయక్, తుంగతుర్తి సీఐ నాగార్జునగౌడ్, ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఆర్ఐలు రమేష్, అంజయ్య, సర్వేర్ వెంకటేశ్వర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థికి ప్రచారం

**తిరుమలగిరి, మార్చి01(మనం న్యూస్):** మహబూబునగర్, హైదరాబాద్, రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాణిక్‌రెడ్డి గెలుపు కోసం మేడ్చల్ జిల్లా సీఎంఆర్‌సీఐటి కళాశాలలో తిరుమలగిరి టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షులు చల్లగుండ్ల సోమన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రైవేటీకరణ విధానం ప్రైవేట్ రంగంలోని జీవితకాలం ఉద్యోగాలు చేయవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రైవేటు సంస్థల్లోనైన ఒకే రకమైన హక్కులు బాధ్యతలు సైకర్యాలు వర్తింపజేయాలని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలపైన నిరంతరం పోరాటం చేసి



అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ బేస్‌లో పనిచేసే అందరికి ప్రభుత్వం పర్మినెంట్ చేయాలన్నారు. మాణిక్‌రెడ్డి సీరియల్ నెంబర్ 17పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టీఎఫ్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పి. రమేష్, సూర్యాపేట టీఎస్‌యూటీఎఫ్ కోశాధికారి వెంకటయ్య, చిలుక రమేష్, వి.ఎల్ఎన్ చార్యులు, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రషర్‌మిల్లు లీజును రద్దు చేయాలి

**నాగారం, మార్చి01(మనం న్యూస్):** క్రషర్ మిల్లు లీజు అనుమతులను వెంటనే రద్దు చేయాలని బుధవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన కాశి తెగ వారు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించారు. ఆనంతరం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హరిచంద్రప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఫణిగిరి ఆవాస గ్రామమైన చందాపురంలో ఎన్నో ఏండ్లుగా తమ తాతల నాటి నుండి బండరాళ్లను కొట్టి జీవనం కొనసాగిస్తున్నామని ప్రస్తుతం అక్కడ క్రషర్ మిల్లు ఏర్పాటు చేసే గుత్తేదారు చందాపురం గుట్టకు తమను రాళ్ల కొట్టవద్దని బెదిరింపులకు పాల్పడూతు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా రాళ్లు కొట్టే పనిని వృత్తిగా నమ్ముకొని సమాజానికి దరంగా మండుటెండల సైతం రాళ్లను కొట్టుకుంటూ విద్య ఉపాధి అవకాశాలను కోల్పోయి జీవనం సాగిస్తున్న తమను గుట్టను వదిలి వెళ్లిపోవాలని మీకు ఇక్కడ బండలు కొట్టే అనుమతి లేదని క్రషర్ మిల్లు గుత్తేదారులు మా పొట్టమీద కొడుతున్నారని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి





క్రషర్ మిల్ ఏర్పాటును రద్దు చేసి మా కాశి తెగ ప్రజలకు న్యాయం చెయ్యాలని కోరారు. ఈకార్యక్రమంలో షేక్ నాగుల్‌మీరా, ఎస్‌కె. సయ్యద్, ప్రవీణ్, సైదులు, బాజీ, మహిబు, మదార్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన

**జాజిరెడ్డిగూడెం, మార్చి01(మనం న్యూస్):** కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, హరితహారం సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ నీటి సంరక్షణపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, పాక




ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరిష తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ఏర్పాటుతో...

(మొదటి పేజీ తరువాయి)

రహిత సమాజాన్ని నిర్మించడంలో సిసి కెమెరాలు కీలకంగా మారుతున్నాయని,అనేక కేసులును ఛేదించడంలో, దొంగతనాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించినమని, ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే గ్రామీణ ప్రాంతాలలో నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించేలా చేయడంలో సిసి కెమెరాలు ఉపయోగపడతాయని, అంతే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరిగే సందర్భంలో చాలా కేసులలో సిసి కెమెరాల ద్వారా గుర్తించి బాధితులకు న్యాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ యజమాని రాజేంద్ర ప్రసాద్, సిసి కెమెరాల ఏర్పాటు కొరకు ఒక లక్ష్య రూపాయల చెక్కును యస్.పి గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యస్.పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి యస్.పి మిర్యాలగూడ వెంకటగిరి, సిఐ రాఘవేందర్, వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్. ఐ సంతోష్ వివిధ పరిశ్రమలకు చెందిన నాట్కో రాజకుమార్, రైస్ మిల్ అసోసియేషన్ రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్,వెంకట్ రమణ,లక్యమయ్య, బి.హెచ్. ఈ యల్. ఏ.కె.సింగ్,బాలరాజు,ఇండియన్ సిమెంట్ సుదీర్ రెడ్డి, మెగా ఇంజనీరింగ్ నవీన్ రెడ్డి,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.మధు కుమార్, పాల్గొన్నారు.

# ప్రజాదరణను చూసి ఓర్వలేకనే..

రమణారెడ్డి అనుచరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులకు పూనుకున్నారని ఇక నుండి అలాంటి దాడులకు పూనుకుంటే ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర విజయపథం ముందుకు సాగుతుందని 2024 లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు అదేవిధంగా బోనగిరి ఆలేరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఇంతకుముందే కొన్ని సర్వేలు తేల్చి చెప్పడం జరిగిందని ఇంకా ప్రజా సమస్యలపై గ్రామ గ్రామాల్లో పర్యటించి స్పందిస్తామని ఆయన అన్నారు అలాగే భూ నాది కాలువ పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువలను పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని ఆయన ఆరోపించారు ఇంకా భూ నాది గాని చెరువులోకి ఇంకా నీరు రావడంలేదని భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి కొబ్బరికాయలు కొడుతూ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేపట్టకుండా కాలయాపన చేస్తున్నాడని ఆయన విమర్శించారు ఎప్పటికైనా కాలువ పట్ల ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి చిత్తశుద్ధి చూపించాలని అనిల్ కుమార్ రెడ్డి అన్నారు అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలను అందించడం లేదని కనీసం కార్మికులకు వేతనాలు ఇవ్వలేని ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తుందని అనిల్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య నాయకులు బోళ్ళ శ్రీనివాస్ బత్తిని సహదేవ్ లింగయ్య గరిస రవి బద్దం సంజీవరెడ్డి కాసుల వెంకన్న పలుసం సతీష్ రాపోలు శ్రీనివాస్ కొండూరు సాయి దైవాదినం బత్తిని సత్యనారాయణ అబ్దుల్ సమద్ పల్లె ర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి పారుదల పనులలో వేగవంతం పెంచాలి

అధికారులకు సూచించారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలో నీటిపారుదల శాఖా చేపట్టిన శివనేని గూడెం ప్రాజెక్ట్ కు సంబంధించిన ఆర్ ఆర్ ప్యాకేజీ తో పాటు, లక్ష్మణపురం ఆర్ ఆర్ ప్యాకేజీ శశిలేటి వాగు ఫిడర్ చానల్ కు సంబంధించిన భూసేకరణ మరియు నిర్మాణపు పనులు, వెల్మకన్నే,బెందలమ్మ చెరువు, సోలిపురం బ్రిడ్జి,చెక్ డ్యామ్ లు చౌటుప్పల్ లోని మినిట్యాన్క్ బండ నిర్మాణాల పురోగతి పై బుధవారం సాయంత్రం హైదరాబాద్ లోని తన ఛాంబర్ లో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ను వేగిరపరచాలని ఆయన చెప్పారు.అదే విదంగా శశిలేటి వాగు ఫిడర్ కు సంబంధించిన పనులను వేగవంతం చెయ్యడం తో పాటు అందుకు సంబంధించిన భూసేకరణ ను పూర్తి చేయాలన్నారు.అదే విదంగా ఇటీవల మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సోలిపురం బ్రిడ్జి నిర్మాణపు పనులను ప్రారంభించడం తో పాటు పెండింగ్ లో ఉన్న చౌటుప్పల్ మినీ ట్యాన్క్ బండ నిర్మాణపు పనులు పూర్తి చేయాలన్నారు.ఇప్పటికే మినీ ట్యాన్క్ బండ నిర్మాణపు పనులు చేపట్టి పూర్తి చెయ్యలేక పోయిన సదరు కాంట్రాక్టర్ కు నోటీస్ ఇచ్చి పక్కకు తప్పించి మరొకరితో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలంటూ ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో పాటు శాసనసభ్యులు గాధరి కిశోర్ కుమార్ ,చిరుమర్తి లింగయ్యజిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ అజయ్ కుమార్,రెవిన్యూ అసిస్టెంట్ కలెక్టర్ భాస్కర్,ఇ ఇ రాములు జిల్లా నీటిపారుదల అధికారి ప్రభు కళ్యాణ్ పాల్గొన్నారు.

# టెన్త్ స్టడీ మెటీరియల్ అందజేత

**చిట్యాల, మార్చ్ 01(మనం న్యూస్):** చిట్యాల మండలము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గుత్త వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో చైర్మన్ గుత్తా అమిత్ 2022 –2023 10వ తరగతి



విద్యార్థిని విద్యార్థుల కు 16000 రూపాయల విలువగల స్టడీ మెటీరిల్ ఆల్ ఇన్ వన్ ను అందచేశారు. స్టడీ మెటీరియల్ ను గుత్తా సుఖేందర్ రెడ్డి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్య వైశ్య సంగం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ , మాజీ సర్పంచ్ గుండెబోయిన సైదులు, కనకదుర్గ గుడి చైర్మన్ శిలా సత్యనారాయణ, కృష్ణయ్య, వెలుపల్లి సందీప్, పీఆర్టిస్ చిట్యాల మండల అధ్యక్షులు బాదం బిక్షపతి, సరిరబోయిన యాదయ్య, కుక్కల బిక్షం చిన్నపాక నాగరాజు ఉయ్యాల తదితరులు పాల్గొన్నారు.